HYDERABAD METRO RAIL LIMITED
( A Government of Telangana Enterprise )

**పత్రికాప్రకటన**

**25.05.2025**

# మిస్ వరల్డ్ వేడుకలకు 'మెట్రో రైల్' విస్తృత ప్రచారం

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ వేడుకలలో హైదరాబాద్ మెట్రో రైల్ కూడా నేను సైతం అంటూ భాగస్వామ్యం అయ్యింది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయాలన్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా మెట్రో రైల్ కూడా ఈ కార్యక్రమాన్ని అందరికీ చేరవేయాలన్న సంకల్పంతో విస్తృత ప్రచారం చేపట్టింది. తెలంగాణలోని వివిధ పర్యాటక ప్రాంతాల ప్రాశస్త్యాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు ప్రపంచ సుందరీమణులను తెలంగాణకి పరిచయం చేసేలా అటు హైటెక్ సిటీ నుండి నాగోల్ వరకు ఇటు మియాపూర్ నుండి ఎల్ బి నగర్ వరకు పలు ప్రాంతాల్లో మెట్రో స్టేషన్లు, మెట్రో స్తంభాలు, రహదారులకు ఇరువైపులా ఉన్న మెట్రో రైలింగ్లు పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఆకర్షణగా నిలిచాయి. మెట్రో రైళ్లలో స్క్రీన్ ల పైన, మెట్రో స్టేషన్ ప్లాట్ ఫామ్లు కాన్ కోర్స్ లలో ప్రకటనల బోర్డుల పైనా మిస్ వరల్డ్ వేడుకలను ప్రతిబింబించేల విస్తృతంగా ప్రచారం చేపట్టింది హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ. ఇక రహదారుల నుండి స్టేషన్లలోకి వెళ్ళే ప్రవేశ ద్వారం వద్ద సంప్రదాయ చిత్రాలతో కూడిన ఆర్చ్ లను ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు మరింత వన్నె తెచ్చింది.

రోజు దాదాపు నాలుగున్నర నుండి అయిదు లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యాలకు చేరుస్తున్న మెట్రో రైల్ ఈ ప్రతిష్ఠాత్మకమైన మిస్ వరల్డ్ కార్యక్రమం ద్వారా తెలంగాణ వారసత్వ సంపదను నలుగురికి తెలియజేసే బృహత్ కార్యక్రమంలో పాల్గొంటోందని మెట్రో ఎండి శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామి ఆధ్యాత్మిక సంరంభం, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన అమ్రాబాద్ పులుల అభయారణ్యం, ఐక్యరాజ్య సమితి గుర్తించిన వారసత్వ ప్రాంగణం రామప్ప దేవాలయం, తెలంగాణ సంప్రదాయాలకు కీర్తి పతాకగా నిలిచిన బోనాలు,

బతుకమ్మ, చార్మినార్ వంటి విశేషాలతో కూడిన ఆకర్షణీయ దృశ్యాలను 'మెట్రో రైల్' ఈ వేడుకల సందర్భంగా మరింత విస్తృత ప్రచారం కల్పించిందని మెట్రో ఎండీ వెల్లడించారు.

--0—

**Press Release**
**25.05.2025**

## Metro Rail Launches Extensive Promotion for Miss World Celebrations

Hyderabad Metro Rail has joined hands with the prestigious Miss World celebrations, being hosted by the Telangana Government, through an extensive promotional campaign. In line with the vision of Hon'ble Chief Minister Mr. Revanth Reddy to showcase Telangana's rich culture and heritage to the global audience, Metro Rail has launched a large-scale awareness drive to bring the event closer to the public.

Flex banners highlighting Telangana's tourism attractions and the grandeur of Miss World are displayed prominently across Metro pillars, stations, and railings from Hitec City to Nagole and from Miyapur to LB Nagar. The campaign also includes digital screens inside metro trains and display boards at metro platforms and concourses, all reflecting the festive spirit of Miss World.

Adding a traditional touch, decorative arches with cultural motifs have been set up at station entrances, enhancing the atmosphere of the celebrations.

Hyderabad Airport Metro Ltd. Managing Director Mr. NVS Reddy stated that Metro Rail, which carries around 4.5 to 5 lakh commuters daily, is proud to be part of this major cultural initiative that highlights Telangana's heritage. He added

that visuals of iconic Telangana sites — such as the Yadagirigutta Lakshmi Narasimha Temple, the ecologically rich Amrabad Tiger Reserve, the UNESCO World Heritage site Ramappa Temple, and vibrant cultural festivals like Bonalu and Bathukamma — are being prominently featured as part of the campaign.

--0—






# HYDERABAD METRO RAIL LIMITED

( A Government of Telangana Enterprise )






**HYDERABAD METRO RAIL LIMITED**
( A Government of Telangana Enterprise )






# HYDERABAD METRO RAIL LIMITED
( A Government of Telangana Enterprise )









# HYDERABAD METRO RAIL LIMITED
( A Government of Telangana Enterprise )







A 1183
WORLD
DISCOVERS BEAUTY OF
TELANGANA
TELANGANA, TOO BEAUTIFUL TO MISS.
MAY 7-31 2025
72nd MISS
WORLD
FESTIVAL